అంబేడ్కర్ ఆశయసాధనే యువత లక్ష్యం కావాలి

ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

అమరావతి: భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయ సాధనే లక్ష్యంగా యువత పనిచేసి నవ సమాజ నిర్మాణం చేయాలని పెదకూరపాడు శాసన సభ్యుడు నంబూరు శంకరరావు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక బస్టాండ్, మ్యూజియం సెంటరులో అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. సభలో ఎమ్మెల్యే నంబూరు మాట్లాడుతూ నిమ్నజాతుల అభ్యున్నతికి రాజ్యాంగంలో పొందుపరచిన అనేక అంశాలు ఉపయోగపడ్డాయన్నారు. క్రోసూరు ఏఎంసీ చైర్మన్ ఈదా సాంబిరెడ్డి, జీడీసీసీ బ్యాంకు డైరక్టర్ కోట హరిబాబు, జెడ్పీ కో–అప్షన్ సభ్యుడు షేక్ హాష్మీ, మాజీ ఎంపీపీ వెంపా జ్వాలా లక్ష్మీనరసింహరావు, మండలాధ్యక్షుడు మంగిశెట్టి శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి మంగిశెట్టి కోటేశ్వరరావు మండల సచివాలయ కన్వీనర్ భవిరిశెట్టి హనుమంతరావు, అమరావతి, ధరణికోట సర్పంచ్‌లు రాజేశ్వరి, పావని, నాయకులు నిమ్మా విజయసాగరబాబు, ఆళ్ళశ్రీనివాసరెడ్డి, చిల్కా సాంబయ్య పాల్గొన్నారు. అలాగే సీపీఎం, సీపీఐ ఆధ్వర్యంలో అంబేడ్కర్ గ్రామ సర్పంచి షేక్ ఖాజాభీ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సీపీఎం మండల కార్యదర్శి బి.సూరిబాబు, పల్నాడు ప్రజా నాట్య మండలి అధ్యక్షుడు రామకృష్ణ, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి శ్రీనివాసరావు పాల్గొన్నారు. అత్తలూరు గ్రామంలో జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు బంకా శ్రీనివాసరావు అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు.

భారత రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళి

క్రోసూరు: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా మండలంలోని ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు పలువురు ఘన నివాళులర్పించారు. ఆయన ఆశయాలను స్మరించుకొని, స్ఫూర్తి పొందారు. స్థానిక పీహెచ్‌సీలో అంబేడ్కర్, బాబూ జగ్జీవన్ రావు విగ్రహాలకు వైఎస్సార్ సీపీ నాయకులు ఘన నివాళులర్పించారు. ఏఎంసీ వైస్ చైర్మన్ గార్లపాటి దాసు, ఎంపీపీ పి.కోటయ్య, జెడ్పీటీసీ షేక్ జమీలా, షేక్ గఫూర్, డాక్టర్ షరీఫ్, నారు శ్రీనివాసరెడ్డి, పాశం శ్రీనివాసరెడ్డి, షేక్ అబ్దుల్ ఖాదర్, ఎంపీటీసీ చిలక ప్రసన్న రవికుమార్ పాల్గొన్నారు. చర్మకారుల సంఘం ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి కార్యక్రమం జరిగింది. సంఘం ప్రతినిధులు భాస్కరరావు, దుగ్గి ప్రభుదాసు, చిలకాదాసయ్య, , కంభంపాటి నాగయ్య, కిన్నెర వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ చిలకా ప్రసన్న రవికుమార్, చావల శ్రీనివాసరావు, రామారావు పాల్గొన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ పి.కోటయ్య, ఇన్‌చార్జి ఎంపీడీఓ పి.శివరామయ్య, ఎంఈఓ జి.ఏసురత్నం అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు.

ఘనంగా అంబేడ్కర్ జయంతి

రాజుపాలెం: భారత రాజ్యాంగ రూపకర్త బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని కృషి చేసిన మహానుభావుడు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని ఎంపీపీ తేలుకుట్ల రాజేశ్వరిచంద్రమౌళి, ఎంపీడీఓ టి.శ్రీనివాసరావులు అన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో అంబేడ్కర్ జయంతిని వైఎస్సార్ సీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి ఎంపీపీ తేలుకుట్ల రాజేశ్వరిచంద్రమౌళి, మాజీ ఎంపీపీ బాసు లింగారెడ్డి, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ మర్రి సుబ్బారెడ్డిలు ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలిసి విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అదేవిధంగా మండల పరిషత్ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళుల ర్పించారు. విద్యుత్ కార్యాలయంలో ఏఈ విజ్ఞాన్‌ప్రసాద్ అంబేడ్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనుపాలెంలో సర్పంచ్ సానికొమ్ము వెంకట సుబ్బమ్మశ్రీనివాసరెడ్డి పంచాయతీ కార్యాలయం వద్ద ఉన్న అంబేడ్కర విగ్రహానికి పూల మమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. బలిజేపల్లిలో డీబీఆర్‌సీ ఏరియా కోఆర్డినేటర్ల గడ్డిపర్తి కోటిరత్నం ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్ర పటానికి మహిళలు పూలమాలలు వేసి నివాళులఅర్పించారు.


అంబేడ్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పిస్తున్న మంత్రి అంబటి రాంబాబు

ఘనంగా అంబేడ్కర్ జయంతి

ముప్పాళ్ళ: మండలంలోని అన్ని గ్రామాల్లోను భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని అంబేడ్కర్ విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయా గ్రామ సచివాలయాల్లో జరిగిన వేడుకల్లో గ్రామ సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, సచివాలయ సిబ్బంది పాల్గొని అంబేడ్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఎం.భవాని శంకర్, డిప్యూటీ తహసీల్దార్ సీహెచ్ లక్ష్మీప్రసాదులు పాల్గొని అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అంబేడ్కర్ సేవలు భావితరాలకు స్ఫూర్తిదాయకం


నకరికల్లు: దేశానికి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చేసిన సేవలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని పలువురు వక్తలు అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 132వ జయంతిని మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లోను, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్‌కట్ చేసి జయంతి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో అసమానతలు రూపుమాపేందుకు అంబేడ్కర్ ఎనలేని కృషిచేశారన్నారు. విద్యతోనే సమసమాజం, అభివృద్ధి సాధ్యపడుతుందని ఆచరణ ద్వారా నిరూపించారన్నారు. అన్ని వర్గాల ప్రజలు శాంతిసామరస్యాలతో, హక్కులతో జీవిస్తున్నారంటే అంబేడ్కర్ రచించిన రాజ్యాంగం గొప్పతనమని కొనియాడారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఎస్.సురేష్, సచివాయంలో కార్యదర్శి అరుణప్రియ, సిబ్బంది నివాళులర్పించారు. ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో విశ్రాంత తహసీల్దార్ నాగేశ్వరరావు, సర్పంచ్ పరసా అంజమ్మ పెదవెంకటేశ్వర్లు, మార్కెట్ యార్డు డైరెక్టర్ మురికిపూడి నాగేశ్వరరావు, బీసి సంఘం రాష్ట్ర కార్యదర్శి నిడికొండ నాగేశ్వరరావు, అంబేడ్కర్ సంఘం అధ్యక్షుడు మార్క్సు, పీడీఎం జిల్లా సహాయకార్యదర్శి షేక్.మస్తాన్‌వలి, ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి షేక్.సైదా, వజ్రగిరి జయరావు, పరసా సాంబశివరావు, పరసా బుజ్జి, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

రాజ్యాగ నిర్మాతకు ఘన నివాళి

బెల్లంకొండ: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అడుగు జాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని ఎంపీపీ చెన్నపరెడ్డి పద్మ తెలిపారు. శుక్రవారం మండలంలోని అన్నీ గ్రామాల్లో అంబేడ్కర్ జయంతి కార్యక్రమాలు జరిగాయి. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ వెంకటరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ పాల్గొని, నివాళులర్పించారు. అంబేడ్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. తహసీల్దారు కార్యాలయం, పోలీస్ స్టేషన్‌లో తహసీల్దారు నిర్మల, ఎస్ఐ కె.అమీర్, మండల ఆయుర్వేద వైద్యులు ఆర్ శ్రీనివాస్, ఏపీఓ కోటమ్మ అంబేడ్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. మాచాయపాలెంలోని కత్తెర సురేష్ కుమార్ కేఎస్కే ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో అంబేడ్కర్ జయంతి నిర్వహించారు. విద్యార్థులకు వ్యాస రచన, చిత్రలేఖనం, వక్తృత్వ పోటీలు నిర్వహించి, బహుమతులు అందజేశారు. జిల్లా పరిషత్ చైర్మన్ కత్తెర హెనీ క్రిస్టినా, సంస్థ చైర్మన్ సురేష్ కుమార్ వర్చ్యువల్‌గా చిన్నారులతో మాట్లాడారు. ప్రిన్సిపల్ కొడవటి సుధాకర్, డైరెక్టర్ ఓర్చు రాజారామ్, సిబ్బంది పాల్గొన్నారు.

సత్తెనపల్లి: సత్తెనపల్లి మండలం రెంటపాళ్లలో అంబేడ్కర్ యూత్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ 132వ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అంబేడ్కర్ సేవలను కొనియాడారు. జెత్రిపోతు ఇస్మాయిల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు కొర్లకుంట వెంకటేశ్వర్లు, ఏకుల మత్తయ్య, పల్లె గాబ్రియల్, కె.గంగరాజు, జి.వెంకటేశ్వర్లు, టీ.మేరీ బాబు, వై.విజయ్ కుమార్, టి. వెంకట్రావు, డి.ప్రభాకర్ రావు, జి.వెంకటరత్నం, లక్ష్మణరావు, కె.రత్నం, వి.లక్ష్మణ రావు, వై.రాధాకుమారి పాల్గొన్నారు.

- సత్తెనపల్లి డీఎస్పీ కార్యాలయ సమీపంలోని క్రిస్టియన్ పేటలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద అంబేడ్కర్ 132వ జయంతి వేడుకలు అంబేడ్కర్ ప్రజా సంఘం జిల్లా అధ్యక్షుడు దావులూరి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు.
- సత్తెనపల్లి బార్ అసోసియేషన్ హాల్లో భారత్ రత్న, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కు న్యాయవాదులు ఘన నివాళులు అర్పించారు. ముందుగా అంబేడ్కర్ చిత్రపటానికి దాసరి జ్ఞాన్‌రాజు పాల్, మార్క్ రావులు ఆవిష్కరించారు.
- రాష్ట్ర వడ్డెర సంఘ నాయకులు ఒంటిపులి నాగేశ్వరావు ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.


మ్యూజియం వద్ద అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేస్తున్న ఎమ్మెల్యే శంకరరావు

చంద్రబాబు, లోకేష్‌కు దళితులంటే చులకన

పెదకూరపాడు: టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, ఆయన కుమారుడు లోకేష్, ఆ పార్టీ నేతలకు దళితులు అంటే చులకన భావం ఉందని, రాష్ట్రం నుంచి చంద్రబాబు కుటుంబాన్ని పీకేసే పరిస్థితి ఏర్పడిందని అచ్చంపేట వైఎస్సార్ సీపీ, దళిత సంఘాలు నాయకులు అన్నారు. అచ్చంపేటలో అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుల అర్పించారు. యువగళం పాదయాత్రలో టీడీపీలో దళితులు పొడిచింది ఏమీ లదేని చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. వైఎస్సార్ సీపీ మైనార్టీ విభాగం జిల్లా సెక్రటరీ, షేక్ కరీం, మండల కన్వీనర్ చిలక చంద్రయ్య, ఎంపీటీసీ భూక్యా స్వర్ణమ్మ నాయక్, కంబాల ఏడుకొండలు, కొరివి నరేష్, దేవరశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

భారీ బైక్ ర్యాలీ

క్రోసూరు: క్రోసూరు వైఎంసీఏ ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం సాయంత్రం భారీ ర్యాలీ నిర్వహించారు. క్రోసూరులోని అంబేడ్కర్ విగ్రహ సెంటర్ నుంచి నాలుగు రోడ్ల సెంటర్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. జై భీం అంటూ నినాదాలు చేశారు.

సమ సమాజ స్థాపనకు అంబేడ్కర్ కృషి

పెదకూరపాడు: సమాజంలో అందరూ సమానమే నన్న భావన తెచ్చిన మహనీయుడు డాక్టర్ బాబా సాహేబ్ అంబేడ్కర్ అన్ని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పేర్కొన్నారు. పెదకూరపాడు, లగడపాడు గ్రామాల్లో శుక్రవారం అంబేడ్కర్ జయంతి కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమాల్లో ఆయన పాల్గొని, అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ అంబేడ్కర్ ఒక వ్యక్తి.. సమానత్వం కోసం కృషి చేసిన శక్తి అని కొనియాడారు. ఆయన కృషి ఫలితంగానే నేడు బడుగు, బలహీన వర్గాల ప్రజలు స్వేచ్ఛావాయువులు పీల్చుకుంటున్నారని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో క్రోసూరు ఏఎంసీ చైర్మన్ ఈదా సాంబిరెడ్డి, ఎంపీపీ బెల్లంకొండ మీరయ్య, వైఎస్ ఎంపీపీ షేక్ చాంద్‌బాషా, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు సాతులూరి రాజు, సుభాని, బత్తుల కోటేశ్వరరావు, మైనేని నరేంద్ర, నల్లపాటియోహన్, లగడపాడు గ్రామ సర్పంచ్ నాగేశ్వరరావు, ఇంటూరు పిచ్చియ్య, మండల సచివాలయాల కన్వీనర్ మాగులూరి అనిల్‌కుమార్, కంచర్ల అచ్యుత్‌రావు, ఎంపీటీసీ కంచర్ల నిర్మలకుమారి పాల్గొన్నారు.


అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు


రాజుపాలెం ఎంపీడీఓ కార్యాలయంలో


ముప్పాళ్ళ తహసీల్దార్ కార్యాలయంలో..


నకరికల్లులో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పలు సంఘాల నాయకులు


బెల్లంకొండలో నివాళులర్పిస్తున్న ప్రజా ప్రతినిధులు, అధికారులు


గేట్ సెంటర్‌లో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాల మహానాడు నాయకులు


అచ్చంపేటలో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

క్లుప్తంగా

వికలాంగునికి ట్రైసైకిల్ పంపిణీ


వికలాంగుడికి ట్రై సైకిల్ అందిస్తున్న మంత్రి అంబటి రాంబాబు, ఎంపీ శ్రీకృష్ణదేవరాయులు

సత్తెనపల్లి: కలాం చేయూత 14వ విడత కార్యక్రమంలో భాగంగా కలాం చేయూత వ్యవస్థాపక అధ్యక్షుడు వెలుగూరి శరత్ బాబు ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని ఏరియా వైద్యశాల వద్ద షేక్ నూరు భాష అనే వికలాంగుడికి ట్రైసైకిల్‌ను పంపిణీ చేశారు. రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు, నరసరావుపేట పార్లమెంట్ సభ్యుడు లావు శ్రీకృష్ణ దేవరాయలు చేతులు మీదుగా ట్రై సైకిల్ అందించారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పెండెం బాబురావు, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ నాగుర్ మీరాన్, 24వ వార్డు కౌన్సిలర్ అచ్యుత శివప్రసాద్, షేక్ జానీ, కుకుట్ల శ్రీను, సయ్యద్ ఖాజా, యూనస్, పెద్దింటి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

క్షయ వ్యాధిగ్రస్తులకు దాతలు సాయం చేయాలి

పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్


క్షయ రోగులకు ఫుడ్ బాస్కెట్స్ పంపిణీ చేస్తున్న మంత్రి అంబటి రాంబాబు, కలెక్టర్ శివశంకర్

సత్తెనపల్లి: క్షయ వ్యాధిగ్రస్తులకు దాతలు ముందుకు వచ్చి సహాయం చేయాలని పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ పిలుపునిచ్చారు. పట్టణంలోని ఏరియా వైద్యశాలలో శుక్రవారం క్షయ వ్యాధిగ్రస్తులకు నిక్షయ మిత్ర ద్వారా ఫుడ్ బాస్కెట్స్ రాష్ట్ర జల వనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ శివ శంకర్ మాట్లాడుతూ మంత్రి అంబటి రాంబాబు 50 మందిని, పార్లమెంట్ సభ్యుడు లావు శ్రీకృష్ణ దేవరాయలు 100 మంది క్షయ రోగులను దత్తత తీసుకోవడం జరిగిందన్నారు. ఇదే స్ఫూర్తిని తీసు కొని రానున్న రోజుల్లో ఇంకా ఎవరైనా దాతలు ఉంటే ముందుకు వచ్చి సహాయం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పెండెం బాబురావు, వైద్యశాల అభివృద్ధి కమిటీ సభ్యుడు కొత్త రామకృష్ణ, సత్తెనపల్లి టీబీ యూనిట్ సిబ్బంది జోసెఫ్ స్టాలిన్ పాల్గొన్నారు.

సాగునీటిని సత్వరమే విడుదల చేయాలి

నకరికల్లు: సాగునీటిని సత్వరమే విడుదల చేసి ఎండిపోతున్న వరిపంటను కాపాడి రైతాంగాన్ని ఆదుకోవాలని కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వై.రాధాకృష్ణ డిమాండ్ చేశారు. మండలంలోని నకరికల్లు, చేజర్ల, కుంకలగుంట, దేచవరం, రూపెనగుంట్ల, కండ్లకుంట, చీమలమర్రి, చల్లగుండ్ల గ్రామాల్లోని ఎండిపోతున్న వరిపంటను శుక్రవారం పరిశీలించామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాగర్ ఆయకట్టు పరిధిలోని వరి, మిర్చి, మొక్కజొన్న పంటలకు తెగుళ్లతో ఇప్పటికే నష్టం వాటిల్లిందన్నారు. కార్యక్రమంలో కౌలు రైతు సంఘం మండల కార్యదర్శి జి.పిచ్చారావు, రైతుసంఘం నాయకులు ఈవూరి అప్పిరెడ్డి, చట్టు కోటేశ్వరరావు, బి.కొండానాయక్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సభలో అభివృద్ధి పనులపై చర్చ


గ్రామ సభలో మాట్లాడుతున్న సర్పంచ్ పులిబండ్ల అశోక్

రాజుపాలెం: మండలంలోని అన్ని గ్రామ సచివాలయాల్లో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని పురష్కరించుకుని గ్రామ సభలు శుక్రవాయం నిర్వహించారు. మండల కేంద్రమైన రాజుపాలెంలో సర్పంచ్ పులిబండ్ల అశోక్ అధ్యక్షతన గ్రామ సభ జరిగింది. గ్రామ సభకు ముఖ్య అతిథిగా ఎంపీడీఓ టి.శ్రీనివాసరావు మాట్లాడుతూ సమాజానికి అంబేడ్కర్ చేసిన సేవలు గురించి వివరించారు. పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు గ్రామ సభలోజరిగిన అభివృద్ధి పనులను వివరించారు. అదే విధంగా చేయబోయే పనుల గురించి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. అదే విధంగా అనుపాలెం, గణపవరం, రెడ్డిగూడెం, అంచులవారిపాలెం, మొక్కపాడు, ఇనిమెట్ల, బలిజేపల్లి తదితర గ్రామ సచివాలయాలలో ఆయా గ్రామాల సర్పంచ్‌ల అధ్యక్షతన గ్రామ సభలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సచివాలయాల సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

ప్రజా సంక్షేమమే లక్ష్యం..సమగ్రాభివృద్ధి ప్రభుత్వ విధానం

చిన్నమక్కెనలో 'గడప గడపకు' ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

పెదకూరపాడు: ప్రజా సంక్షేమం తమ లక్ష్యమని, సమగ్ర అభివృద్ధి తమ విధానమని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. చిన్నమక్కెన గ్రామంలో శుక్రవారం రాత్రి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి జగనన్న పాలనలో అందుతున్న సంక్షేమం, జరుగుతున్న అభివృద్ధిని ప్రజలకు వివరించారు. పథకాల అమలులో ఏవైనా ఇబ్బందులున్నాయా అని ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపించడమే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమ సాయం అందిస్తున్నామని నంబూరు వివరించారు. చిన్నమక్కెన గ్రామంలో ఇప్పటి వరకు రూ.8.68 కోట్లతో అభివృద్ధి, సంక్షేమం అందించినట్లు వెల్లడించారు. గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందుతున్న సాయం వివరించడంతో పాటు.. ఇంకా ఏవైనా స మస్యలుంటే తెలుసుకునేందుకు ప్రయతిస్తున్న ఎమ్మెల్యే చెప్పారు. ప్రతి గడపలో సంక్షేమ వెలుగులు అందించేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనుక్షణం ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం చేస్తున్న మంచిని గ్రహించి ప్రజలు కూడా మనసారా ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్రోసూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ ఈదా సాంబిరెడ్డి, ఎంపీపీ బెల్లంకొండ మీరయ్య, వైఎస్ ఎంపీపీ బాషా, చిన్నమక్కెన సర్పంచ్ షేక్.బాజి, తుళ్లూరు హనుమంతురావు, మాగులూరి అనిల్‌కుమార్, యండ్లూరి నాగమల్లేశ్వరరావు, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.


కరపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

నేడు లింగంగుంట్లలో

లింగంగుంట్ల గ్రామంలో శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీపీ బెల్లంకొండమీరయ్య, మండల పార్టీ కన్వీనర్ షేక్‌మస్తాన్ షరీఫ్ వివరించారు.

వడ్డెరలకు రాజకీయ ప్రాధాన్యత

మంత్రి అంబటి రాంబాబు

సత్తెనపల్లి: వడ్డెరలు శ్రమజీవులని, తక్కువ జనాభా ఉన్న సామాజిక వర్గమని ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి గుర్తించి రాజకీయ అవకాశాలు కల్పిస్తూ.., ప్రోత్సహిస్తున్నారని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. పట్టణంలోని వైఎస్‌ఆర్ సీపీ నియోజవర్గ కార్యాలయంలో ఈ నెల 21వ తేదీన సత్తెనపల్లిలో వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని పురస్కరించుకుని శుక్రవారం నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ విద్యా, రాజకీయపరంగా బాగా వెనుకబడిన వడ్డెర్లకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏసురత్నానికి ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చిందన్నారు. వడ్డే ఓబన్న నివాసం ఏర్పరచుకోవడం వల్లే ఇది సత్తెనపల్లి గా మారింది అనే చరిత్రను నేటి తరాలకు తెలియజేద్దామన్నారు. ఈ నెల 21వ తేదీన విగ్రహావిష్కరణ పండుగగా నిర్వహించుకునేందుకు అందరూ సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. గుంటూరు మాజీ డిప్యూటీ మేయర్ తాడిశెట్టి మురళీ మోహన్ మాట్లాడుతూ వడ్డెర సామాజిక వర్గాన్ని ప్రోత్సహించాల్సిన అవసరత ఉందని, వారి ప్రాతినిధ్యాన్ని అసెంబ్లీలో కూర్చోబెట్టాలని జగన్‌మోహన్ రెడ్డి సంకల్పానికి కొన్ని కారణాల వల్ల కుదర లేదన్నారు. తక్కువ సంఖ్యలో ఉన్న కులాలను, వర్గాలను ప్రోత్సహిస్తూ బడుగు, బలహీన వర్గాలకు రాజకీయ ప్రాధాన్యత కల్పిస్తున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి మనం అండగా ఉండాల్సిన అవసరత ఉంద న్నారు. సమావేశంలో వడ్డెర సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు తన్నీరు శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షుడు వేముల వరప్రసాద్, సంఘ నాయకులు బత్తుల రామస్వామి, చెంబేటి శివరామకృష్ణ, చల్లా శ్రీనివాసరావు, కొమరగిరి వీరాంజ నేయులు, శివశంకర్ ,ఎంపిటిసి కందులూరు నాగేశ్వరరావు, నకరికల్లు వైఎస్‌ఆర్ సీపీ మండల అధ్యక్షుడు భవనం రాఘవరెడ్డి, ఎంజేఎమ్ రామలింగారెడ్డి, తదితరులు ఉన్నారు.


మాట్లాడుతున్న మంత్రి అంబటి రాంబాబు

జగనన్నే రాష్ట్ర భవిష్యత్తు


19వ వార్డులో 'మా నమ్మకం నువ్వే జగన్' పోస్టర్ పంపిణీ చేస్తున్న కౌన్సిలర్ శ్రీనివాసరావు


21వ వార్డులో 'మా నమ్మకం నువ్వే జగన్' పోస్టర్ పంపిణీ చేస్తున్న కౌన్సిలర్ రవిబాబు

సత్తెనపల్లి: నియోజకవర్గంలోని సత్తెనపల్లి టౌన్, సత్తెనపల్లి రూరల్, ముప్పాళ్ళ, రాజుపాలెం, నకరికల్లు మండలాల్లోని గ్రామాల్లో 'జగనన్నే మా భవిష్యత్ .. మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమం శుక్రవారం రెట్టింపు ఉత్సాహంతో నిర్వహించారు. ప్రజాప్రతి నిధులు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు ఇంటింటికీ వెళ్లి నాలుగేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు వివరించారు. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి, ప్రజా సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని, వచ్చే ఎన్నికల్లో నూ ఇదే ప్రభుత్వాన్ని ఆశీర్వదించి సీఎం వైఎస్.జగన్‌మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్య మంత్రిని చేయాలని కోరారు. గత ప్రభుత్వ పాలనకు ... ప్రస్తుత ప్రభుత్వ పాలనకు వత్యాసాన్ని వివరించారు. ప్రజా మద్దతు పుస్తకంలోని ఐదు ప్రశ్నలను అడిగి సమాధానాలు సేకరించారు. లబ్ధిదారుల ఇష్టం మేరకు ఇంటి తలుపులు, గోడలకు 'మా నమ్మకం నువ్వే జగన్' స్టిక్కర్లను అంటించి పోస్టర్లను పంపిణీ చేశారు: 82960 82960 నంబర్ కు వారి సెల్ ఫోన్ నుంచి మిస్డ్ కాల్ ఇచ్చారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఒకే మాట.. ఒకే నినాదం..


పెదకూరపాడు: జగనన్నే మా భవిష్యత్తు అంటూ అన్ని వర్గాల ప్రజలు మద్దతిస్తున్నారు. పెదకూరపాడు నియోజకవర్గం మా నమ్మకం నువ్వే జగన్ అంటున్నారు. శుక్రవారం పాటిబండల గ్రామంలో ముస్లిం అక్కచెల్లెమ్మలు స్వచ్ఛందంగా స్టిక్కర్లు తీసుకువెళ్లి ఇళ్లకు అంటించారు. ముస్లిం మహిళలు అధిక సంఖ్యలో మద్దతు తెలపడంతో.. వైఎస్సార్ సీపీ శ్రేణుల్లో నూతనోత్సాహం నిండింది.


పాటిబండ్లలో ముస్లిం మహిళలకు అందిస్తున్న కరపత్రం

క్రోసూరులో జగనన్నే మా భవిష్యత్తు

క్రోసూరు: క్రోసూరులోని ఎస్టీ, బుడగజంగాలు, చెంచు కాలనీల్లో జగనన్నే మా భవిషత్తు కార్యక్రమం శుక్రవారం ముమ్మరంగా నిర్వహించారు. సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు ఇంటింటికీ వెళ్లి మా నమ్మకం నువ్వే కర పత్రాలను అందజేశారు. గ్రామపార్టీ అధ్యక్షుడు షేక్ ఖాదర్, అడితి ముస్తఫా, షేక్ బాజీ, వలంటీర్ ముష్టాక్, బాజి, ఫైరోజ్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు



ముప్పాళ్ళ: ద్విచక్ర వాహనం ఆర్టీసి బస్సును ఢీ కొట్టిన ప్రమాదంలో వాహన దారుడికి గాయాలైన ఘటన మండల కేంద్రమైన ముప్పాళ్ళ–గోళ్ళపాడు మధ్య శుక్రవారం జరిగింది. సంఘటనకు సంబందించి స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ముప్పాళ్ళ కు చెందిన కె.కిరణ్ అనే వ్యక్తి ద్విచక్రవాహనం పై గోళ్ళపాడు నుంచి ముప్పాళ్ళకు బయలుదేరాడు. మార్గమధ్యలో చప్టా వద్ద ఎదురుగా వస్తున్న ఆర్టీసి బస్సును ఢీ కొట్టాడు. ఈ ప్రమాదంలో కిరణ్ కు తీవ్రగాయాలు కావడంతో చికిత్స నిమిత్తం 108 వాహనంలో నరసరావుపేట ఏరియా వైద్యశాలకు తరలించారు.

జగన్ పాలనలో అన్ని వర్గాలకు మేలు


బెల్లంకొండలో ఎంపీపీ ప్రచారం

బెల్లంకొండ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన మేలుకు, సంక్షేమ పాలనకు మద్దతుగా నిలవాలని ఎంపీపీ చెన్నపరెడ్డి పద్మ తెలిపారు. శుక్రవారం 'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలం కేంద్రంలోని బెల్లంకొండ ఎస్టీ కాలనీ, నందిరాజుపాలెం, రామాంజనేయపురం, మన్నెసుల్తాన్‌పాలెం గ్రామాల్లో ఎంపీపీ పాల్గొన్నారు. గత ప్రభుత్వ, ప్రస్తుత పాలనను బేరీజు వేసుకుని ప్రజలందరూ సీఎం వైఎస్ జగన్‌కు మళ్లీ అండగా ఉండాలని కోరారు. మండల సచివాలయ కన్వీనర్ వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీలు మరియదాసు, అహ్మద్‌పాషా, సిరిపురం మేస్త్రీ, బడా బచ్చా, మౌలాలి, సర్పంచ్ నరసింహనాయక్, రమణారెడ్డి, బొడ్డుపల్లి రాము తదితరులు పాల్గొన్నారు.